సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 20 జనవరి 2024 : పేజీలు 9


# అభివృద్ధే లక్ష్యం

- 2 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన
- పేద వాళ్లకు విద్యా, వైద్యం సమస్యలు ఏమి ఉన్నా

నా వంతు సహకారం అందిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్‌న్యూస్ : మీర్‌పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు 2 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృాఎద్ధి కార్యక్రమాలకు శుక్రవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి ల తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృాఎద్ధికి అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృాఎద్ధికి పూర్తి స్థాయిలో

మిగతా 2లో

## అఖండ మెజారిటీని అందించిన ప్రజలకు

# రుణ పడి ఉంటా

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : అభివృాఎద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం 130– సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని గంపల బస్తీ, రాం రెడ్డి నగర్, డిపి. కాలనీ, ఎస్.ఆర్.నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ సాయి నెస్ట్ అపార్ట్మెంట్స్ నందు కృాఎతజ్ఞత యాత్రలో భాగంగా 8వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటించి ప్రజకు కృాఎతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ ఇంతటి అఖండ విజయంతో నాపై మరింత భాధ్యత పెరిగిందని, మీరు అందించిన ఈ గెలుపుతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృాఎద్ధి చేస్తానన్నారు.

మిగతా 2లో

# ఎన్నికల హామీల అమలుకు కృషి

## ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్ నగర్ లోని మోడల్ కాలనీలో గల పూజిత అపార్ట్‌మెంట్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

## జీఓ నం 59 దుర్వినియోగం చేస్తున్న వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి

రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ గోపన్ పల్లి ప్రభుత్వ సర్వే నెంబర్ 149లో జీఓ నెంబర్ 58, 59ను దుర్వినియోగం చేస్తూ కొందరు వ్యక్తులు కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన విషయం తెలిసిందే. దీనిపై దిశ దినపత్రికలో జీఓ 59 దుర్వినియోగం శీర్షికన సమగ్ర కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుక్రవారం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,

మిగతా 2లో

# పెగాసిస్టమ్స్ మద్దతుతో వ్యవస్థాపక వృద్ధికి నిర్మాణ్ సిద్ధమైంది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిర్మాణ్ స్కిల్ సెంటర్లో ప్రారంబోత్సవ కార్యక్రమం జరిగింది, ఇక్కడ నిరుపేద వర్గాలకు చెందిన 52 మంది మహిళలు కుట్టు యంత్రాల ద్వారా మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఇది వారి జీవనోపాది/ఆదాయ ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది మరియు వారికి స్వీయ వ్యవస్థాపకత స్ఫూర్తిని అందిస్తుందనీ , మైక్రో ఎంటర్ పెన్యూర్షిప్లోని మహిళలకు జీవనోపాది అవకాశాలను కల్పించడంలో వారికి సహాయపడటానికి ఈ .డి. పి ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్) యూనిట్ కూడా ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో పెగాసిస్టమ్స్ నాయకత్వం, మిస్టర్ ధరణికోట సుయోధన్ లీడ్ కౌన్సెల్ (ఇండియా మరియు ఇంటర్నేషనల్ కమర్షియల్ లా), శ్రీ గౌతం పర్చా – వైస్ ప్రెసిడెంట్ (అప్లికేషన్స్ డెవలప్మెంట్), మరియు నిర్మాణ్ లీడర్షిప్ (మిస్టర్ మయూర్ పట్నాల– ఫౌండర్ సిఇఒ మరియు శ్రీమతి అనురాధ – సహ– పైగా సిస్టమ్స్ ఈ.డి.పి యూనిట్కు మౌలిక సదుపాయాల మద్దతును అందించింది. ఇందుల్లో ఎంబ్రాయిడరీ మెషీన్లు, ఓవర్లాక్ మెషీను మరియు ప్రాజెక్ట్ బృఎందానికి హుక్ మరియు కాజా మెషీన్లను విరాళంగా అందించడంతోపాటు అత్యాధునిక కుట్టు యంత్రాలు, ఓవర్లాక్ మెషీను మరియు పికో మెషీన్లు వెనుకబడిన మహిళలకు సహాయం చేస్తాయి. ఔత్సాహిక మహిళలు తమ నైపుణ్యాలను మెరు గుపరుచుకుంటారు మరియు వారి ఆదాయాలను పెంచుకుంటారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూములను పరిరక్షించండి

## నర్సారెడ్డి భూపతిరెడ్డి





దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూములను పరిరక్షించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను నర్సారెడ్డి భూపతిరెడ్డి కోరారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూముల పరిరక్షణ కొంపల్లి నుండి బహదూర్పల్లి వరకు అలాగే గండిమైసమ్మ చౌరస్తా నుండి ప్రగతి నగర్ చౌరస్తా వరకు నిర్మించనున్న రోడ్డు మధ్యలో ఉన్న అటవీ భూముల సేకరణ అంశాల పట్ల చర్చించారు.

# ఫార్చ్యూన్ లాడ్జ్ వ్యభిచారం గుట్టురట్టు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత కొంతకాలంగా కలకత్తా నుంచి అమ్మాయిలను తెచ్చి గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఫార్చ్యూన్ లాడ్జ పై సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించి నిందితులను చర్లపల్లి జైలు తరలించిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. అబిడ్స్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం... సుల్తాన్ బజార్ సమీపంలోని ఫార్చ్యూన్ లాడ్జ లో 16 మంది కలకత్తా అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్ టీంకు సమాచారం అందింది. దీంతో గురువారం రాత్ర అబిడ్స్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి లాడ్జిపై అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 16 మంది అమ్మాయిలు, ఆరుగురు కస్టమర్లు, ఇద్దరు ఆర్గనైజర్లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వీరి వద్ద గల సెల్ ఫోన్స్, రికార్డ్స లను సీజ్ చేసి, లాడ్జ కు తాళం వేశారు. అనంతరం లాడ్జ్ యజమాని అఖిలేష్ , మేనేజర్ రఘు పతి , పట్టుబడిన అమ్మాయిలతో పాటు విటులను అరెస్టు చేసి చంచల్గూడా జైలుకు తరలించారు. లాడ్జ యాజమాన్యంపై పిడి యాక్ట్ నమోదు చేశామని అబిడ్స్ ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

## అఖండ మెజారిటీని అందించిన ప్రజలకు

# రుణ పడి ఉంటా



**మొదటి పేజి తరువాయి :** ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి.హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో– ఆపరేటివ్ ఛైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీనారాయణ, గంపల బస్తి వాసులు మన్సూర్ అలీ, ఎం.డి.ఇస్మాయిల్, రషీద్, నదీమ్, ఖాసిం, నవాజ్ భాయ్, రఫీక్, నస్రు భాయ్, రాంరెడ్డి నగర్ వాసులు శ్రీనివాస్, బాల రాజ్, వామన్, చంద్ర మౌళి, రాం చందర్, వెంకట్ రెడ్డి, ఎస్. ఆర్. నాయక్ నగర్ వాసులు లక్ష్మీ నారాయణ, శేషా చారి, అజయ్, శ్రీనివాస్ రావు, అలోక్, భాస్కర్ రెడ్డి, రాజా రెడ్డి, డిపి కాలనీ వాసులు అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా మియా, సభ్యులు వీరేశం గౌడ్, రంగస్వామి, సికిందర్, పుట్టి రాజు, ఆశ, పుల్లయ్య గౌడ్, వేణు, రాఘవరెడ్డి, సత్తన్న గౌడ్, శ్రీను, కనకాచారి, కోటేశ్వరరావు, జార్జ్, కాసిం, భాషా, మోదీ అపార్ట్మెంట్స్ వాసులు మహేష్, రాజేష్, జనప్రీయ సాయి నెస్ట్ అపార్ట్మెంట్స్ వాసులు భాస్కర్ రెడ్డి, జహంగీర్, కిరణ్, శోభ, సీత మహాలక్ష్మి, అపురూప కాలనీ వాసులు అసోసియేషన్ కార్యదర్శి వల్లభనేని రమణ, కృాఎష్ణా రెడ్డి, సత్యనారాయణ, ఆదినారాయణ, సురేందర్ రెడ్డి, తిప్పా రెడ్డి, గణేషన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :** కృాఎషి చేస్తానని తెలిపారు. అంతే కాకుండా పేద వాళ్లకు విద్యా, వైద్యం లాంటి ప్రధాన సమస్యలు ఎవున్నా నా వంతు సహకారం తప్పకుండా అందిస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృాఎద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి , డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృాఎద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఆయా కాలనీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి , కార్పొరేటర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇనస్పెక్టర్ చారి, వాటర్ వర్క్స వేణుగోపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంక్షేమ సంఘ నాయకులు, ఆయా కాలనీల వాసులు, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రతాపరెడ్డి, అశోక్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల హామీల అమలుకు కృషి

**మొదటి పేజి తరువాయి :** అపార్ట్మెంట్ ముందు ఉన్న జిహెచ్ఎంసి స్థలంలో పార్కను అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, ఫుట్పాత్ను అభివృద్ధికి చేయించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ను కోరారు. స్పందించిన మంత్రి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అపార్ట్మెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన దృష్టికి పలు సమస్యలను తీసుకురావడం జరిగిందని, వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈఎస్ఐ స్మశాన వాటికను పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసే పనులు చేపట్టడం జరిగిందని, కెఎల్ఎన్ పార్క్లో కూడా వాకర్స్, యోగా కోసం వచ్చే వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తూ ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అపార్ట్మెంట్లో నెలకు 20 వేల లీటర్ల వరకు ఉచితంగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఈఎస్ఐ రోడ్డు విస్తరణ పనులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, పూజిత అపార్ట్మెంట్ అధ్యక్షులు వీరారెడ్డి, శశిధర్ రెడ్డి, డిసి జగన్, ఇఇ ఇందిర, జెఎస్టి సాయి, బుచ్చిబాబు, డిఇ మోహన్, వాటర్ వర్క్స జిఎం హరి శంకర్, హార్టికల్చర్ డిడి శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అబ్దుల్ ఫహీం, శానిటేషన్ అధికారి రవి, వెటర్నరీ అధికారి ప్రతాప్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, నాయకులు శేఖర్, సరాఫ్ సంతోష్, సురేష్ గౌడ్, పుష్పలత, జమీర్, సమి ఉల్లా, టి.శ్రీహరి ఆకుల హరికృష్ణ, కిషోర్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

## జీఓ నం 59 దుర్వినియోగం చేస్తున్న వారిపై

# కఠిన చర్యలు తీసుకోవాలి



**మొదటి పేజి తరువాయి :** మాజీ కార్పొరేటర్ సాయిబాబా ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ఔటర్ రింగ్ రోడ్డు పక్కనే ఉన్న కోట్లాది రూపాయల వేల గజాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసి జీఓ 59 కింద రెగ్యులరైజ్ చేశారని, కనీసం స్థల పరిశీలన కూడా లేకుండానే రెవెన్యూ అధికారులు కన్వీనియన్స్ డీడ్ చేశారని అన్నారు. జీఓ 59 నిబంధనలు తుంగలో తొక్కి రాత్ర సమయంలో రెవెన్యూ అధికారులు ఒక్కొక్కరిపై వేల గజాల స్థలం రెగ్యులరైజ్ చేశారని, డీడ్ చేసుకున్న వ్యక్తి రాతక్రి రాత అమ్మేసుకున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయల స్థలం చేతులు మారడంతో అధికారులు, కొందరు ప్రజాప్రతినిధుల పాత్ర ఉందని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. కొందరు కావాలనే గత ప్రభుత్వ హయాంలో జరిగింది అంటూ ఆరోపణలు చేస్తున్నారని, ఇదంతా జరిగింది డిసెంబర్ 5న రాత్ర సమయంలో జరిగిందని ఆధారాలు బహిర్గతం చేశారు. ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతాన్ని వెంటనే అరికట్టాలని, జీఓ 59ను దుర్వినియోగం చేసిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని గాంధీ డిమాండ్ చేశారు. జీఓ దుర్వినియోగం చేసిన అధికారులు, వ్యక్తులపై చర్యలు తీసుకునేంత వరకు పోరాడతామని గాంధీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రేపు రవీంద్రభారతిలో శోభన్ బాబు జయంతి వేడుకలు

ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్న్యూస్ తెలంగాణ శోభన్ బాబు సేవా / సమితి/సీల్ వెల్ కార్పొరేషన్ / శ్రుతిలయ ఆర్ట్స్ ఆధ్వర్యం లో ఈ నెల 21న అనగా రేపు రవీంద్ర భారతి లో శోభన్ బాబు 88వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సినీ సంగీత – సీల్వెల్ సినీ సుస్వరాలు 50 నిర్వహిస్తున్నారు. రాజువయ్యా మహారాజువయ – శీర్షికన శోభన్ బాబు జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు కార్య క్రమ నిర్వాహకులు గాయని ఆమని ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఈ వేడుకలు ఉంటాయన్నారు. రోజా రమణి/ ఆమని – ప్రముఖ సినీ తారలకు సత్కారం ఉంటుందని నిర్వాహకురాలు ఆమని తెలిపారు. శోభన్ బాబు సీల్వేల్ క్రౌన్ 2024 – తో సినీతారలకు ఘన సత్కారం ఉంటుందని తెలిపారు. మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి / జూపల్లి కృష్ణా రావులు ముఖ్య అతిధులుగా హాజరవుతారని ఆమని పేర్కొన్నారు.

## చిక్కి శల్యమైన అనాధ శవం లభ్యం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హిమాయత్ నగర్ లోని ఆయిల్ సీడ్ కోటర్స్ కాంపౌండ్ వాల్ ప్రాంతంలో చిక్కిశల్యమైన అనాధ శవం (55) లభించిందని నారాయణగూడ అడ్మిన్ ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నారాయణగూడ పిఎస్ కి చెందిన కానిస్టేబుల్ శ్రవణ్ 4:30 గంటల ప్రాంతంలో స్టేషన్లో ఇచ్చిన కంప్లైంట్ మేరకు...హెడ్ కానిస్టేబుల్ ఆస లాం తో కలిసి తాను .... మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో నారాయణగూడ స్టేషన్ పరిధిలో బీసీ 2 ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారన్నారు. సుమారు 4:07 గంటల సమయంలో వారికి గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఎల్. ఎన్ .రెడ్డి క్రాస్ రోడ్ లోని పూల దుకాణం నుంచి 100 డయల్ కాల్ వచ్చిందని అన్నారు. హిమాయత్ నగర్ లోని ఆయిల్ సీడ్ క్వార్టర్స్ కాంపౌండ్ వాల్ వద్ద ఉన్న వన్ ప్లస్ షోరూం ఎదురుగా ఉన్న రోడ్డుపై గుర్తుతెలియని పురుషుని మృతదేహం పడి ఉందని సమాచారం అందించారు. వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించగా ...అతని చెస్ట్ పై కుడి భాగంలో నల్లని పుట్టుమచ్చ వున్నదని తెలిపారు. నల్లటి కురులు, అండాకారంలో ముఖము, మిశ్రమ శరీర వర్ణం కలిగిన గుర్తులతో ఉన్న శవాన్ని గుర్తించామని తెలిపారు. వెంటనే ఆ శవాన్ని తాము ఉస్మానియా మార్చురీకి తరలించి, తదుపరి ఇన్వెస్టిగేషన్ను ప్రారంభించామని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. తమ అంచనా ప్రకారం అనారోగ్యంతో మరణించినట్లుగా భావిస్తున్నామని వెల్లడించారు.

### శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ ఇంటర్నేషనల్ స్కూల్లో

# ఘనంగా ప్రజాకవి వేమన జయంతి వేడుకలు



ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్ – రంగారెడ్డి జిల్లా మోయినాబాద్ మండలం పరిధిలోని శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ స్కూలులో శుక్రవారం యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు. వేమన జయంతి సందర్భంగా పాఠశాల తెలుగు భాషా సిబ్బంది పిల్లలకు పద్య పఠన పోటీలు నిర్వహించగా పాఠశాల యాజమాన్యం శుక్ వల్లభ్ దాస్ స్వామీజీ మరియు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గార్ల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ ఇలాంటివి మీ జీవితంలో ఎన్నో సాధించాలని సూచించారు. ఈ శుభ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ అనంతపురం వేమన ఫౌండేషన్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు రాష్ట్రాల లో ఎంపిక చేసిన 100 పాఠశాలలో శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ స్కూల్ ఉండడం గర్వకారణమన్నారు. నాలుగు శతాబ్దాల కిందటే లోకం పోకడను ఆట వెలది పద్యాలతో చాటిన సామాజిక చైతన్యకారుడుగా ప్రజా హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. వేమన కవి తెలుగు పదాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా తన కవిత్వంతో సమాజాన్ని జాగృతం చేసిన జీవన దీపం వేమన కవి అంటూ కొనియాడారు. విద్యార్థి దశలోనే వేమన పద్యాలు నేర్చుకుంటే యోగిగా, ఉన్నతమైన జీవితానికి బాటలు వేసుకోవచ్చని విద్యార్థులకి సూచించారు. 60 మంది విద్యార్థులకు పైగా పద్య పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, వేమన శతకాలు అందజేశారు . ఈ కార్యక్రమానికి కృషి చేసిన తెలుగు భాషా అధ్యాపకులని యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ అభినందించడం జరిగింది.

### స్వామి వివేకానంద సేవా పురస్కార్ అవార్డును అందుకున్న ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీకి నేషనల్ యూత్ డే,స్వామి వివేకానంద జయంతి ముగింపు వేడుకల సందర్భంగా స్వామి వివేకానంద సేవా పురస్కార్ –2024 అవార్డుతో ముజీబ్‌హుస్సేనీని ఘనంగా సత్కరించిన నేపథ్యంలో టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ డిపార్టుమెంట్ తరపున నూతన సంవత్సర డైరీ,క్యాలండర్ ప్రారంభోత్సవ క్రార్యక్రమం సన్నాద్ధ్యంను పురస్కరించుకుని శుక్రవారం గన్‌ఫౌండ్రిలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ప్రారంగణంలో స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,అసోసియేట్ ప్రెసిడెంట్ వి. డేవిడ్,కోశాధికారి ప్రేమ్‌కుమార్‌లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీకి ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి. రవి, ఇసాఖ్,జయంతిరెడ్డి,ఫిరోజ్,ముజాహిద్, మోయిన్, ప్రియదేవ్‌ఠాకూర్,లావణ్య, రమేష్, అరుణ, శివ,సుదర్శన్,సౌజన్య,సుకన్య,దామోదర్,సునీత,రోహిన్,పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలైలో అయ్యప్పస్వాములకు తగిన వసతులు కల్పించడంలో కేరళ ప్రభుత్వం నిర్లక్ష్యం

### - రేవూరి భాస్కర్ గురుస్వామి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కేరళ రాష్ట్రంలోని శబరిమలై ఆలయం ప్రాంగణం,పంబా నది ప్రాంగణంలో అయ్యప్పస్వాములకు,సివిల్ భక్తులకు తగినంత మేరకు వసతులు కల్పించడంలో కేరళ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని,దీనివల్ల భక్తులు కొంతమేరకు ఇబ్బందులకు గురిఅయ్యారని,వచ్చే సంవత్సరంలోనైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అయ్యప్పస్వాములకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించి, అయ్యప్పస్వాములకు తగిన సహకారం అందించాలని శ్రీఅయ్యప్ప సేవా అన్నదాన సమితి అధ్యక్షులు రేవూరి భాస్కర్ గురుస్వామి కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన "మేజర్న్యూస్"తో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లాలోని దొండపాడు ప్రాంతంలోగల శ్రీఅయ్యప్పస్వామి అన్నదాన సన్నిధానంద్వారా గత చాలా ఏళ్లుగా ప్రతి ఏటా డిసెంబర్,15వ తేదినుంచి జనవరి,5వ తేదివరకు అయ్యప్పస్వాములకు దాతల సహకారంతో చేపట్టే అన్నదానం కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి ఏటా శబరిమలై ఆలయ ప్రాంగణంలో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు,సివిల్ భక్తులకు ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని తెలుగు ప్రజల అభిరుచులకు అనుగుణంగా అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టి, వారి హృదయాల్లో సేవా సమితి చెరగనిముద్రను సంపాదించుకుందని ఆయన గుర్తు చేశారు. ఈసారి కేరళ రాష్ట్ర హైకోర్టుమాత్రం శబరిమలై ఆలయ ప్రాంగణంలో అన్నదానంమీద నిషేధం విధించడంతో, వేలాది మంది భక్తులు,అయ్యప్పస్వాములు అన్నం లభించకపోవడంతో,వారు అర్ధాకలితోనే గడపవల్సి వచ్చిందని, వాస్తవానికి ఇక్కడి హోటళ్ళల్లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు అవసరమైన రుచికరమైన అన్నం లభించకపోవడంతో,వారు ఆకలిని తట్టుకోలేక,చివరికి గ త్యంతరం లేక,ఇక్కడి హోటళ్ళల్లో తెలుగు ప్రజలకు రుచికరమైన భోజనాన్ని స్వీకరించలేని పరిస్థితి నెలకుందని వారు వాపోయారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తగిన చొరవ తీసుకుని,ఏప్రియల్ నెలలో జరిగే శ్రీఅయ్యప్పస్వామి జన్మ దినోత్సవ వేడుకలకు భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో ఇప్పటికైన కేరళ రాష్ట్ర ప్రభుత్వం తగిన దృష్టిని కేంద్రీకరించి ఇక్కడి సమస్యలను పరిష్కరించేవిధంగా తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఏలూరు జిల్లాలోని దొండపాడు ప్రాంతంలోగల తమ సన్నిధానంలో బిక్షా కార్యక్రమం,కలశ పూజ, పడిపూజ, భజన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రేవూరి భాస్కర్ తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 9951503910 అనే నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. మకర జ్యోతి దర్శనమునకు వెళ్ళె అయ్యప్పస్వాములకు,సర్వమాలాధారణ భక్తులకు తమ గురువుగారైన శ్రీమధు నంబూద్రి గురుస్వామివారి ప్రత్యేక ఆశిస్సులతో గురుస్వామి అయిన రేవూరి భాస్కర్ గరుస్వామి ఆధ్వర్యంలో ప్రతి ఏటా డిసెంబరు,12వ తేదినుంచి జనవరి,5వ తేదివరకు ప్రతి రోజు మధ్యాహ్నం 12.00 గంటలకు బిక్షా కార్యక్రమాన్ని దాతల విరాళాలద్వారా బిక్షా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈనెల 5వ తేదిన దత్తాశ్రమం రోడ్డులోని టెంపుల్ బెల్స్ అపార్టుమెంట్ ఏదురుగా శ్రీఅయ్యప్పస్వామి వారి కేరళ పడిపూజను శబరిమలైలో నిర్వహించేవిధంగా ప్రత్యేక పూజా కార్యక్రమం,కలశ పూజ,పడిపూజ,భజన కార్యక్రమాన్ని ఎంతో దేదీవ్యంగా,అధ్యాత్మిక శోభను ప్రతిభింబించేవిధంగా నిర్వహించామని రేవూరి భాస్కర్ గురుస్వామి తెలిపారు.



అన్నమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యం లో పాలిటెక్నిక్ సివిల్ విద్యార్థులకు సర్వే ఆఫ్ ఇండియా తార్నాక లో ఫీల్డ్ వర్క్ నిర్వహించారు

**– ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ముజీబ్‌హుస్సేనీని స్వామి వివేకానంద సేవా పురస్కార్ అవార్డుతో ఘనంగా సత్కరించిన ఎమ్మెల్సీ బండ ప్రకాష్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నేషనల్ యూత్ డే ,స్వామి వివేకానంద జయంతి ముగింపు వేడుకల సందర్భంగా శుక్రవారం టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్ హుస్సేనీని స్వామి వివేకానంద సేవా పురస్కార్–2024 అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఏమ్మెల్సీ డా. బండ ప్రకాష్,తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్‌లు జ్యోతి వెలిగించి,ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకల్లో ఏమ్మెల్సీ బి. దయానంద్,డా. బాబూమోహన్,సినీ కళాకారుడు,రాజ్ నారాయణ్,తెలంగాణ ఇంటలెక్చ్యువల్ ఫోరం సమక్షంలో ఈ బిరుదును డా. ముజీబ్‌హుస్సేనికి అందజేశారు. స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా తనకు ఈ అవార్డుతోపాటు బిరుదును ప్రధానం చేయడంవల్ల తన తల్లిదండ్రులకు,తనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు తన కుటుంబ సభ్యులకు, ఈనాటి ముఖ్య అతిథులకు తాను ప్రత్యేకంగా శిరస్సువంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ముజీబ్‌హుస్సేనీ తెలిపారు.




**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT:HAYATHNAGAR**

O.S.NO. 8 OF 2024

Between:
SRI. KAJA RAJESWARA RAO S/o. Kaja Nageswara Rao, 2. SRI. KAJA GNANA PRAKASH S/o, KajaRajeshwara Rao ..PLAINTIFFS

and

The Tahsildar, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District & another ..DEFENDANTS

To
All concerned ...(Defendant No.2)

NOTICE

Please take notice that the above named plaintiffs have filed above suit for declaration to declare the plaintiffs as Legal Heirs and successors to succeed her estate of LATE KAJA INDRANI,who died intestate on 08.10.2023. in respect of the suit schedule property i.e All that the part of NORTHERN PART OF OPEN LAND (Towards South Side) in Survey No. 283, Admeasuring 366.675 Sq. Yards or 306.54 Sq.Mtrs., situated at TURKAYAMJAL VILLAGE, Abdullapurmet Mandal (Previously Hayathnagar Revenue Mandal) Ranga Reddy District, Telangana State NORTH:Part of Northern Part of Open Land (Towards North side). SOUTH:North -Middle Part of Open Land belongs to Gurram Anjaneyulu sold to P. Sobha Rani. EAST:Neighbour's Land, WEST :30' Wide Road (23' Wide Existing Road + 7 Left by parties) and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 12.02.2024 at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //

**M.DEVENDER REDDY** Advocate
at No.306, Raghavendra Heavens, Road No. I, Telephone Colony, Kothapet, Hyderabad - 500 102. Cell No. 9440036699

# శ్రీరాముని కృపకు పాత్రులమవుదాం : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుటుంబ సమేతంగా శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించాలని, ఆరోజునా ప్రతి ఒక్కరు తమ 5 జ్యోతులను వెలిగించి, శ్రీరాముని కృపకు పాత్రులమవుదామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీ రామ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, నిజాంపేట్ విలేజ్ బస్టాప్ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈనెల 22న అయోధ్య శ్రీ రామ జన్మభూమి లో శ్రీ బాల రాముని నూతన విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ గావించబడనున్న నేపథ్యంలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని నిజాంపేట్ విలేజ్ బస్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని మేయర్ దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ శ్రీ రాముడి విగ్రహా ప్రతిష్ట వేడుకను ప్రత్యక్ష ప్రసారాన్ని భక్తులు అందరూ ఉదయం 11 గంటల నుండి ఆలయాలలో ఏర్పాటు చేసిన, టెలివిజన్ లేదా డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేసుకొని వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగ మల్లేష్, పోలీసేటి శ్రీనివాస్, అంజాన్ గౌడ్, రవి, సాంబశివరావు, సురేష్, రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు మైనర్ పిల్లల డ్రైవింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సెయింట్ జార్జ్ గర్ల్స్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ ల గురించి ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏసీపి జి .శంకర్ రాజు శుక్రవారం అవగాహన కల్పించారు. అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏసిపి మాట్లాడుతూ.. మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్



సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై డిజిటల్ తెరపై సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె కరోల్ పాల్, బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని, కాలనీల్లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానందను కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు ఆహ్వానించడంతో పాటు కాలనీల్లో నెలకొని ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్ లో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఈ నెల 21 వరకు హెచ్ఐసీసీ హొటల్ నోవాటెల్‌లో సూత్రా వెడ్డింగ్ సీజన్ ఎగ్జిబిషన్

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ హైటెక్సిటీలో ఘనంగా సూత్ర ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్ రెండు రోజుల పాటు జరగనుంది. ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో మోడల్స్ హాజరై నూతన వస్త్రాలతో ఫొటోలకు పోజులిచ్చి సందడి చేశారు.హెచ్ఐసీసీలో ఉదయం 10 గంటల నుంచి రాత్ర 9 గంటల వరకు ఎక్స్పో జరగనుందని నిర్వాహకులు తెలిపారు.ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న నేపథ్యంలో హైదరాబాద్లో వధూవరుల కోసం ప్రత్యేకంగా వెడ్డింగ్, బ్రైడల్ కలెక్షన్లను తీసుకువస్తోంది సూత్రా.సూత్ర షాపింగ్ చేసేవారికి అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని అందించేందుకు సిద్ధమైంది. దేశవ్యాప్తంగా టాప్ డిజైనర్లు సృష్టించిన వివాహ, వధువు మరియు డిజైనర్ దుస్తులు కోసం బ్రాండ్ యొక్క కొత్త క్యూరేటెడ్ సేకరణలను అందుబాటులో ఉంచనున్నారు .



## జనవరి 28న ఇనార్బిట్ దుర్గం చెరువు రన్



రాయదుర్గం,మేజర్ న్యూస్ : ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ (గా) యొక్క నాల్గవ ఎడిషన్ తిరిగి వచ్చింది మరియు ఆదివారం, జనవరి 28న నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం దుర్గం చెరువు ఎడిషన్ కొత్త 'సరదా' కేటగిరీని కలిగి ఉంటుంది మరియు పాల్గొనే వారందరికీ ఉచిత ని అందుకుంటారు. చొక్కా విలువ రూ. 999, గూడీస్తో పాటు రూ. 3,000 మరియు కాంప్లిమెంటరీ రేస్ డే ఫోటోగ్రాఫ్లు.దుర్గం చెరువు రన్ అనేది 'రన్ఫోరిన్క్లూజన్' అనే కారణంతో ముడిపడి ఉంది మరియు వికలాంగులు (పిడబ్ల్యుడిలు), బాలికలు, మహిళలు మరియు ఎల్జిబిటిక్యూ వ్యక్తులకు విద్య, నైపుణ్యం, ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలను పొందడంలో సహాయపడటానికి నిధులను సేకరించడం లక్ష్యంగా పెట్టుకుంది.దీనికి సంబదించిన బ్రోచర్ ను డాక్టర్ జి వినీత్, మాదాపూర్,ఐపిఎస్, డిసిపి, టి శ్రీనివాసరావు, సృజన,ఐపిఎస్, డిసిపి ట్రాఫిక్, ఉమెన్ సేఫ్టీ, శ్రవణ్ గౌనె , , రహేజా కార్ప్ హాజరై విడుదల చేశారు.

## ఓటర్ల జాబితాలో సవరణలు చేయండి

### కమిషనర్ రామలింగం

### 20,21 రెండు రోజులు అవకాశం



జవహర్ నగర్, మేజర్న్యూస్ః ఓటర్ల జాబితాలో సవరణలకు తగు చర్యలు చేపట్టాలని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ జి రామలింగం అన్నారు. ఓటరు జాబితాలో సవరణలు గుర్తించి సరిచేయాల్సిన బాధ్యత బూత్ (బీఎల్వో) స్థాయి అధికారులదేనన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ కార్యలయంలో బీఎల్వోల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ...ఓటరు జాబీతా సవరణ కోసం ఈనెల 20, 21 రెండు రోజులు పోలింగ్ స్టేషన్లలో బీఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. ఓటరు కార్డులో ఎమైన తప్పిదాలు ఉంటే సరిచేసుకోవాలని తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈఅవకాశాన్ని ఓటరుదారులు సద్వినియేగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో అధికారులు, బీఎల్వోలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా ఎన్కోర్-ఆల్కమ్ స్టాల్



హైదరాబాద్: మేజర్ న్యూస్; హైదరాబాద్లోని హైటెక్స్ వేదికగా ఏస్టెక్ ట్రేడ్ ఫెయిర్ ప్రారంభమైంది. జనవరి 21 వరకు ఇది జరుగనుంది. అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్కోర్-ఆల్కమ్ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్కోర్-ఆల్కమ్ స్టాల్ ను కంపెనీ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి, 23 డిగ్రీస్ ఆర్కిటెక్టులు అవుతు శ్రీకాంత్ రెడ్డి, రఘురాం, ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్, ఎన్కోర్ డైరెక్టర్లు అవుతు పవన్ కుమార్ రెడ్డి, శ్రీ హర్ష తదితరులు ప్రారంభించారు. 1.8 టన్నుల బరువున్న 18 అడుగుల ఎత్తన విండోను ప్రదర్శిస్తున్నామని ఎన్కోర్-ఆల్కమ్ ఫౌండర్, సీఎండీ అవుతు శివ కోటి రెడ్డి తెలిపారు. కంపెనీ తయారు చేస్తున్న విభిన్న, వినూత్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరాయని చెప్పారు. కంపెనీకి హైదరాబాద్, గుజరాత్ లోని సూరత్ వద్ద ప్లాంట్లు ఉన్నాయి.

# మార్చి 3న జరిగే పార్టీ ప్రథమ వార్షికోత్సవం జయప్రదం చేద్దాం

**● 6గ్యారెంటీల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి ●ఆటో కార్మికుల సమస్యను పరిష్కరించాలి ● రైతు బంధు వెంటనే విడుదల చేయాలి ● కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలి ● వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శుక్రవారం రోజున వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశం గ్రేటర్ హైదరాబాద్ కొత్తపేటలోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వర్కర్స్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా ఆరు గారంటీలను నిష్పక్షపాతంగా అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజా పాలన కార్యక్రమంలో 1కోటి 25 లక్షల 84వేల 383 దరఖాస్తుల వివరాలను పొందుపరిచి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధువేసి రైతులని ఆదుకోవాలన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం శుభ పరిణామం, దీనివల్ల ఆటో కార్మికులు ఆర్థిక, ఇబ్బందులు పడుతున్నారని , వీరికి ప్రత్యామ్నాయం చూపుతూ ఆర్థికంగాఆ దుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశంలో బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం దక్కాలంటే రాహుల్ గాంధీచేసే న్యాయ యాత్రకుబదులు సామాజిక న్యాయాత్ర చేపడితే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కు మంచి పరిణామం ఉంటుందన్నారు. దేశంలో కుక్కలకు, నక్కలకు, చెట్లకు,చివరికి పందులకు లెక్కలు ఉంటాయి కానీ, కుల గణన ప్రకారం లెక్కలు లేకపోవడం దుర్మార్గమని,వెంటనే కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ దేశంలో కుల గణన చేసి పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని, లేనిపక్షంలో బిజెపి పార్టీ రాబోయే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని పాండురంగ చారి తెలిపారు. మార్చి 3న జరిగే పార్టీ ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు పిలువుని చ్చారు. వర్కర్స్ పార్టీ లీగల్ అడ్వైజర్ తీగలపల్లి రంగాచారి మాట్లాడుతూ భారతరాజ్యాంగం సంపూర్ణంగా అమలు చేయాలని, అదేవిధంగా రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా ఒక సబ్జెక్టు పెట్టి పాఠశాలలో బోధించే విధంగాకేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కృష్ణమాచారి, ఎస్.వి రాములు, రాగిరి రాములు, జి నాగరాజు, గోపిక,నాగలక్ష్మి, బి.వురుషోత్తం, కళావతి,లింగమూర్తి,కృష్ణమాచారి, స్వాతి, ప్రజానాట్యమండలి కన్వీనర్ ఆకారవు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ టాలెంట్ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**- విద్యార్థులను అభినందించిన ఏజియం సతీష్ - విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ : ప్రిన్సిపాల్ గోదాదేవి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:శ్రీ చైతన్య పాఠశాల నాగోల్ బ్రాంచ్ విద్యార్థులు తమ జాతీయ టాలెంట్‌ను మరొకసారి నిరూపించుకున్నారు. ఇటీవల జరిగిన నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్స్ పరీక్షలో తమ ప్రతిభను ప్రదర్శించి 188 మంది విద్యార్థులు రెండవ లెవల్ పరీక్షకు ఎంపికయ్యారు. ఎటిఎస్‌ఓ 13, ఇటిఎస్‌ఓ 43, జిటిఎస్‌ఓ 38, యంటిఎస్‌ఓ 53, ఎస్‌టిఎస్‌ఓ 41 ఈ విధంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తు శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల ఎజియం సతీష్ విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో నైపుణ్యం కనబరిచేలా విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆయా రంగాలలో ప్రతిభ చాటేలా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ అందించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య శ్రీ చైతన్యకే సొంతమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ



వెంకట్‌రెడ్డి, అకాడమిక్ కో ఆర్డినేటర్ రఘువంశీ, పాఠశాల డీన్ చైతన్య, ఏఓ క్రాంతి బాబు, సి ఇన్ చార్జ్ శ్రీధర్, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుధారాణి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ నియామకం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ ను నియమించినట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ వెల్లడించారు. బషీర్ బాగ్, సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్, కుత్బుల్లాపూర్ కు చెందిన రమేష్ మంజల్కర్ కు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమిస్తూ, నియామక పత్రాన్ని గుంజ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడి ఉన్న వడ్డెర సామాజికవర్గం అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడేందుకు యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారికీ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్డెరులను పూర్తిగా విస్మరించి, అభివృద్ధికి దూరం చేసిందని అన్నారు. కడు నిరుపేదలైన వడ్డెరలు ఆర్థికంగా వెనుకబాటు కారణంతో ఉన్నత చదవులకు దూరంగా అవుతున్నామన్నారు. బీసీ–ఏ నుంచి ఎస్టీ జాబితాలోకి మార్చడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి యువత పోరాటాలు నిర్వహించాలని గుంజ శ్రీనివాస్ కోరారు. రమేష్ మంజల్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షులుగా నియమించిన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ కు, నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు వి. తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి జి. రేణుక, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల మల్లేష్, నేతలు డి. రూప మహేశ్వరి, ఆర్. గిరిబాబు, ఈ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్ ను ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు శుక్రవారం చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అదే విధంగా రేయాన్ష్ ప్రాపర్టీస్ డైరీ, గోల్డ్ స్టోన్ స్కూల్ క్యాలెండర్లను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అర్కల అనంతస్వామి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సాయి యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, కార్యదర్శి సయ్యద్ అసదుల్ల, డైరెక్టర్లు జీతయ్య, డప్పు కృష్ణ, మోహన్ నాయక్, మహిపాల్ రెడ్డి, భీమ్ రెడ్డి, పార్టీ నాయకులు హన్మంతరావు, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్, ప్రదీప్ సింగ్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



# ఆలయాలను సందర్శించిన ఏసీపీ వెంకటేశ్వరరావు



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. అయోధ్యలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్తర ఘట్టాని పురస్కరించుకొని ఈ నెల 22న స్థానికంగా పూజలు జరుగు శ్రీరాముని ఆలయాలను ఎస్ఆర్‌నగర్ ఏసీపి వై.వెంకటేశ్వర రావు శక్రవారం సందర్శించారు. ఈ మేరకు రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రతిభానగర్, కార్మికనగర్‌లో ఉన్న శ్రీ సీతారామ స్వామి ఆలయాల పరిసరాలను ఏసీపి పరిశీలించి టెంపుల్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి అలాగే శోభాయాత్ర, ర్యాలీ నిర్వహించే క్రమంలో పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలని ఆదేశించారు. అవకాశం ఉన్న మేరకు ఆలయం వద్ద సీసి కెమరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా పోలీసులు భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టడడం జరుగుతందని తెలియజేస్తు పుకార్లను నమ్మకుండ సమస్య ఉత్పన్నం అయినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా వేడుకల్లో పాల్గొంటున్న వారికి మా సహకారం ఉంటుంది అలా కాకుండా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోరబండ పీఎస్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ భూపాల్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రమేష్ , శ్రీను, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విజయ భండారు తాజా సాహిత్యం – విభాజిత కథా సంపుటిని రచయిత్రి శీలా సుభద్రాదేవి ఆవిష్కరించారు రవీంద్రభారతిలో.కవయిత్రి ఓల్గా /డాక్టర్ మామిడి హరి కృష్ణ /ఎండ్లూరి మానస /డాక్టర్ నందిగామ నిర్మల కథలను సమీక్షించి విజయ భండారిసాహిత్య సామాజిక సేవలను ప్రశంసించారు.విజయ కుటుంబ సభ్యులు మిత్రులు కవి చిత్రకారుడు జుగాష్ విలి హాజరయ్యారు. – ముషీరాబాద్ / రవీంద్రభారతి మేజర్ న్యూస్

# హోమో సెక్స్‌కు బానిసై వేధిస్తున్న నా భర్తను కఠినంగా శిక్షించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ యువకులను మాయ మాటలతో లోబర్చుకుని హోమో సెక్స్ కు పాల్పడుతున్న వైద్యుడు డాక్టర్ జవ్వాద్ అలి ఖాజాపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని వైద్యుని భార్య అంజుమ్ బేగం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, మౌలాలికి చెందిన బాధితు రాలు అంజుమ్ బేగం మీడియా సమావే శంలో మాట్లాడారు. మౌలాలి, హెచ్ బి కాలనీకి చెందిన డాక్టర్ జవ్వాద్ అలి ఖాజాతో తనకు 2014లో వివాహం జరిగిందని, తమకు ఇద్దరూ పిల్లలు ఉన్నారని ఆమె తెలిపారు. వివాహ సమ యంలో తమ తల్లిదండ్రులు జవ్వాద్ కు కట్నకానుకల కింద 25 లక్షల నగదు, 30 తులాల బంగారం ఇవ్వడం జరిగిందన్నారు. అంతలోనే తమ అత్తింటివారు వుట్టింటి నుంచి అధిక కట్నం తీసుకురావాలని వేదింపులకు గురిచేశారని, అయినప్పటికి తన వైవాహిక జీవితం, పిల్లల భవిష్యత్తు కోసం అన్ని వేదింపులు భరించానని ఆమె కన్నీటి పర్యాంతమయ్యారు. 2023 ఫిబ్రవరి 20న తన భర్త ఇంట్లో సిసి కెమెరాలను ఆపివేసి పారిపోయాడని, దీంతో తమ ఇంటిపై అంతస్తులో అద్దెకు ఉంటున్న విష్ణువర్ధన్ రెడ్డి అనే విద్యార్థి తన భర్త గురించి అడగడం జరిగిందని, ఒక గంట తరువాత ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడంతో పాటు సుసైడ్ లేఖలో జావ్వాద్ తనని లైంగికంగా వేధింపులకు పాల్పడ్డారని పేర్కొనడం జరిగిందన్నారు. దీంతో కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా జవ్వాద్ తనకు ఉన్న పరిచయాలతో పోలీసులతో కుమ్మక్కైయి పరారయ్యారని ఆమె ఆరోపించారు. తెలంగాణ నుంచి పారిపోయి ప్రస్తుతం హర్యానాలో డాక్టర్ వృ‌ఎత్తి నిర్వహిస్తూ...అక్కడ కూడా వైద్యం పేరుతో యువకులను బ్లాక్ మెయిల్ చేస్తు హోమో సెక్స్ చేస్తున్నాడని ఆరోపించారు. వైద్య వృ‌ఎత్తిలో ఉంటూ యువతను లక్ష్యంగా పెట్టుకుని హోమో సెక్స్ కు పాల్పడుతున్న జవ్వాద్ పై ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించి తనకు, తన ఇద్దరు పిల్లలకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేసింది.

# కోర్కెలు తీర్చే కొంగు బంగారు తల్లి శ్రీ చిత్తారమ్మ తల్లి : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : అమ్మవారు అభయహస్తంతో చిరునవ్వు చిందిస్తూ అందరినీ ఆశీర్వదిస్తుంది. అమ్మ చల్లనిచూవు తమపై పడాలని లక్షలాది మంది భక్తులు శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుంటారు.. తమ కోర్కెలు తీర్చే కొంగుబంగారంలా శ్రీ చిత్తారమ్మ తల్లిని కొలుస్తుంటారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం గాజులరామారం శ్రీ చిత్తారమ్మ తల్లి జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అమ్మవారిని దర్శిం చుకొని, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పి ంచారు. ఆలయ అర్చకు లు శ్రీశైలం గౌడ్ కు వేదమంత్రాలతో ఆశీర్వ చనాలు అందజే శారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కుత్బు ల్లాపూర్ ప్రజల ఇలవే ల్పుగా భావించే శ్రీ చిత్తా రమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రతి ఏటా జరిగే అమ్మవారి జాతరకు ఈ ఏడాది కూడా ప్రజలంతా తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలరాజు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్'ప్రారంభం

## - గ్రాన్యూల్స్ ఇండియా సహకారంతో.. - కంటి వ్యాధుల అధ్యయనమే లక్ష్యం



హైదరాబాద్, జనవరి 19, 2024: కంటి వ్యాధుల్ను అధ్యయనం చేయడమే లక్ష్యంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కల్లం అంజిరెడ్డి క్యాంపస్‌లో 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు ఓక్యులర్ ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ని ఇటీవల ప్రారంభించారు. ఈ సెంటర్గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఏర్పాటు చేశారు. దివంగత డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ప్రముఖ సర్జన్. ఆయన గౌరవార్థం ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటైంది. భారతదేశంలోని నేత్ర ఔషధ పరిశోధనను విప్లవాత్మకంగా మార్చడానికి ఈ కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ కేంద్రం కంటి వ్యాధుల సమస్యలను లోతుగా పరిశోధన చేయనుంది. వ్యాధి కారకాలతో ఔషధ పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం (వ్యాధులు కలిగించే సూక్ష్మజీవులు), వ్యక్తిగత కంటి సంరక్షణ చికిత్సలో మార్గదర్శకత్వం వహించనుంది. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఓక్యులర్ ఫార్మకాలజీ రీసెర్చ్ హెడ్ డాక్టర్ సంహితా రాయ్మాట్లాడుతూ ఓక్యులర్ ఫార్మాకోలాజికల్ రీసెర్చ్‌లో వురోగతిని వేగవంతం చేయడంలో ఈ కేంద్రం సహాయపడుతుందని చెప్పారు. చికిత్సా ప్రభావాలను అర్థం చేసుకోవడం, శుద్ధి చేయడం, కొత్త ఔషధాలను రూపొందించడం ఈ కేంద్రం లక్ష్యాలు అన్నారు. రేపటి తరం శాస్త్రవేత్తలకు, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు విద్య, శిక్షణ ఇవ్వడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా దేవి చిగురుపాటిమాట్లాడుతూ కంటి సంరక్షణలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ చేస్తున్న నిర్విరామ కృ‌ఎషిని అభినందించారు. ఈ ఔషధ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించడం, మద్దతు ఇవ్వడం ద్వారా.. ఔషధాల పరిశోధనలోనూ ఆవిష్కరణలోనూ సహకరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ 'డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు నేత్ర ఫార్మాకాలజీ రీసెర్చ్ సెంటర్' ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ తో పరిశోధన లక్ష్యంతో అనుసంధానించబడిందని తెలిపారు. కంటి సంరక్షణ డ్రగ్ డెలివరీలో మార్గనిర్దేశం చేసేందుకు పరిశోధనా కేంద్రం ప్రత్యేకంగా ఉందన్నారు. కంటి ఫార్మకోలాజికల్ పరిశోధనలో ఉజ్వల భవిష్యత్తు వైపు ఇది ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. ఈ కేంద్రంలోని ఆవిష్కరణలు కంటి సంరక్షణను మనం ఎలా చేరుకుంటామో రూపొందిస్తుందని చెప్పారు.

# పలు బస్తీలలో కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పర్యటన

## త్వరలో సమస్యలు పరిష్కారమవుతాయని వెల్లడి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. ప్రజలు ఎదుర్కొంటున్న వాటర్, సివరేజ్, రోడ్లు, విద్యూత్ తదితర సమస్యలకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటానని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి స్పష్టం చేశారు. తన కార్యాలయానికి అందుతున్న ఫిర్యాదులపై స్పందిస్తు సంబంధిత శాఖల అధికారులతో కలిసి సీఎన్.రెడ్డి డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, ఆరోగ్యనగర్, ఇందిరానగర్ ఫేజ్ –2 బస్తీలలో శుక్రవారం పర్యటించి సమస్యలను పరిశీలించిన అనంతరం అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించారు. స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ తమ తమ బస్తీలో నెలకొన్న సమస్యలను సీఎన్.రెడ్డికి వివరించారు. పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అక్కడే ఉన్న అధికారలతో ఆయన చర్చించి చిన్నచిన్న సమస్యలు ఉన్న చోట సత్వర చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. ఇతర సమస్యలపై ఉన్నతధికారులతో చర్చించి త్వరగా పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎన్.రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యూత్ శాఖ ఏఈ భరత్, జీహెచ్ఎంసీ వర్క్స్ ఇన్స్‌పెక్టర్ వణిధర్, వాటర్‌వర్క్స్ అధికారి కిరణ్, బస్తీ నాయకులు, పార్టీ నేతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : చెట్ల కొమ్మలను కత్తిరించడం వల్ల నేడు అలీప్ ఎస్ఎస్ నుండి 11కేవీ మధురానగర్ ఫీడర్ ఫీడింగ్ 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు సూపర్ మార్కెట్ ప్రాంతం, అంబా భవానీ హోటల్ ప్రాంతం, రిలయన్స్ ట్రెండ్స్ ప్రాంతం, కాకతీయ కొండల ప్రాంతాలలో విద్యుత్ నిలిపోవడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ప్రగతి నగర్ విద్యుత్ అధికారి ఏఈ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్ కుమార్‌ని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి శుక్రవారం తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా దాస్ , ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్ కుమార్ గౌడ్ గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది

## ఖద్రియాత్ డాక్టర్ రిజ్వాన్ పాష



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలోని హెచ్ఎఫ్‌నగర్‌కు చెందిన ఫరీద్ స్థానికంగా జీపీ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో ఏర్పాటు చేసుకున్న షోరూమును ఖద్రీయాత్ డా. సయ్యద్ రిజ్వాన్ పాష ఖాద్రి కిబ్ల చేతుల మీదుగ శక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రీషన్, ప్లంబర్ , పేయింటింగ్ ఆర్టిస్ట్ లాంటి పలు టెక్నికల్ పనులు చేస్తున్న వారు ప్రస్తుత పరిస్థితిలో అందుబాటులో ఉండడం ప్రతీ కుటుంబానికి ఎంతో ఊరటను కల్గిస్తుందని తెలియజేస్తు ఫరీద్‌ను అభినందించారు. అనంతరం ఆహుతులను ఘనంగా సాన్మనించి ఫరీద్ తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకుడు మహ్మద్ ఘని, మహ్మద్ అన్వర్, యండి. మోయిజ్, సికందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కార్డియాలజీ వైద్యులు ప్రమోద్ కుమార్‌ని కలిసిన కార్పొరేటర్



కాప్రా,మేజర్‌న్యూస్ః నగరంలోనే ప్రముఖ కార్డియా లజీ విభాగ వైద్యులు డాక్టర్ ప్రమోద్ కుమార్ ని శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యోనారాణో హరి.దేవుళ్లతో సమానంగా వైద్యులను కొలుస్తారు.వైద్య రంగంలో సేవలందిస్తు వైద్య వృాఎత్తికే వన్నె తెస్తున్నారని,ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రస్తుత రోజుల్లో ఆహారవు అలవాట్ల వల్ల చిన్న వయసులోనే గుండె సంబంధిత రోగాల బారిన పడిన వారికి భరోసా కల్పిస్తు అవగాహన కలిగిస్తు.రోగుల మన్ననలు అందుకుంటూ వైద్య రంగంలో ముందుకు సాగుతున్న ప్రమోద్ కుమార్ మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆమె కోరారు.

# 21న వనస్థలిలో భజే శ్రీ రామం

### - శ్రీ రామ నామాలతో నగర సంకీర్తన

### - శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅయోధ్య శ్రీ రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ముందు రోజు ఈనెల 21న ఆదివారం సాయంత్రం 5. 30 గంటల నుండి శ్రీ స్వరలయ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో లక్ష్మీ హెల్త్ కేర్ హాస్పిటల్, టిట్టుస్ అండ్ సామ్స్ కిచెన్ వనస్థలిపురం వారి సౌజన్యంతో భజే శ్రీ రామం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి దేవాలయం టి.వి కాలనీ నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం హిల్ కాలనీ వరకు శ్రీ రామ నామాలతో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయము హిల్ కాలనీలో సహస్ర దీపాలంకరణ, సహస్ర గళార్చన, శ్రీ రామచంద్రమూర్తికి స్వర, నృత్య, దీపార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగుతాయని భక్తులు, కాలనీల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందాలని తెలిపారు.

## అనేక దేశాల నుండి అయోధ్యకు చేరుకుంటున్న బహుమతులు



హైదరాబాద్, మేజర్ న్యూస్:: అయోధ్యలో రామమందిర ప్రారం భోత్సవానికి కొద్ది రోజుల సమయం ఉండటంతో, ప్రపంచ వ్యాప్తంగా బహుమతులు పవిత్ర నగరానికి చేరుకోవడం ప్రారంభించాయి. దీనితో పాటు, ఇతర దేశాలు కూడా తమ హిందూ డయాస్పోరా ఈ ప్రారంభోత్సవాన్ని జరువుకునేలా చర్యలు తీసుకుంటున్నాయి, జనవరి 22వ తేదీని కేవలం భారతీయ వేడుకగా కాకుండా ప్రపంచవ్యాప్తంగా జరువుకునేలా చేసింది. ఇండిక్ ఆలోచన, సాంస్కృతిక గొప్పతనం అనేది దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలను ఒకచోట చేర్చే నేపథ్య ప్రాంతం. నేపాల్, శ్రీలంక, థాయ్లాండ్ వంటి దేశాలు అయోధ్యకు ముఖ్యమైన బహుమతులను పంపడం, ఈ ప్రాంతంలో భాగస్వామ్య గుర్తింపును ప్రదర్శించడం వంటివి మనం చూడడానికి ఇది కూడా ప్రధాన కారణం. నేపాల్‌లోని జనక్‌పూర్‌లోని సీత జన్మస్థలం నుండి లార్డ్ రాముని కోసం ఉద్దేశించిన 3,000 కంటే ఎక్కువ బహుమతులు విజయవంతంగా అయోధ్యకు చేరుకున్నాయి. వెండి బూట్లు, ఆభరణాలు, దుస్తులు వంటి వస్తువులతో కూడిన ఈ విభిన్నమైన సమర్పణలు గత వారం నేపాల్లోని జనక్పూర్ ధామ్ రామజానకి ఆలయం నుండి అయోధ్యకు సుమారు 30 వాహనాల కాన్వాయ్లో రవాణా చేయబడ్డాయి. అదనంగా, అయోధ్య అశోక్ వాటికా నుండి ఒక ప్రత్యేకమైన బహుమతిని కలిగి ఉన్న శ్రీలంక నుండి ప్రతినిధి బృందాన్ని కూడా అందుకుంది. రామాయణ ఇతిహాసంలో ప్రస్థావించబడిన పురాణ గార్డెన్ అశోక్ వాటికా నుండి ఒక రాయిని ప్రతినిధులు సమర్పించారు, ఇక్కడ సీతను రావణుడు బందీగా ఉంచాడు. భారతదేశంతో చారిత్రక సాంస్కృతిక అనుబంధానికి ప్రసిద్ధి చెందిన థాయ్‌లాండ్, అయోధ్యలో జరిగే పవిత్రోత్సవం కోసం అయుతయ నుండి ప్రత్యేక మట్టిని కూడా పంపుతుంది. అటువంటి సంజ్ఞ భారతదేశం మరియు థాయ్లాండ్ మధ్య బలమైన సాంస్కృతిక సంబంధాలను వునరుద్ఘాటిస్తుందని వరల్డ్ హిందూ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, గ్లోబల్ ఛైర్మన్ స్వామి విజ్ఞానానంద పేర్కొన్నారు.నిజంగా ఈ వేడుకను విశ్వవ్యాప్తం చేసే విషయం ఏమిటంటే, ఆలయంలో రామ్లాలా జలాభిషేకం కోసం, దక్షిణ కొరియా, చైనా, కజకస్తాన్, ఇరాన్, సురినామ్, కెనడా, రష్యాతో సహా 156 దేశాల నుండి పవిత్ర జలం పంపబడుతోంది. అందువల్ల, భారతదేశం యొక్క శ్రీరాముని వేడుక సరిహద్దులను దాటి, ప్రపంచం నలుమూలల నుండి ప్రజలను ఏకతాటిపైకి తీసుకువస్తుందని స్పష్టంగా తెలుస్తుంది.

# ఎన్నో ఏళ్ల పోరాట ఫలితం ఆయోధ్యలో సాకారమవుతోంది

### - లతామా ఫౌండేషన్ ఛైర్మన్ మాధవిలత కొంపెల్ల - తాళ్లగడ్డ హనుమాన్ మందిరంలో సీతారాం కళ్యాణం



చార్మినార్, మేజర్ న్యూస్:అయోధ్యలో రామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్లగడ్డ హనుమాన్ మందిరంలో సీతారాం కళ్యాణం నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 22న అయోధ్యలో జరుగబోయే రామ మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇది 500 సంవత్సరములకు పైగా హైందవులు జరువుతున్న పోరాటం మరియు నిరీక్షణ యొక్క ఫలంగా భావిస్తూ భారతదేశ చరిత్రలో జరుగుతున్న ఇంతటి మహత్తర కార్యాన్ని పురస్కరించుకొని లతామా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాళ్లగడ హనుమాన్ మందిరం ఆవరణలో నిర్వహించారు. లతామా ఫౌండేషన్ ఛైర్మన్, కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత కొంపెల్ల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి సీతా రాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం స్థానికంగా నివాసం ఉండే పట్నం సుబ్బారావు స్వప్నరావు, రామ్ బాబు – విజయలక్ష్మి దంపతుల ద్వారా ఘనంగా వేద మంత్రోచ్చరణల మధ్య సీతారామ కళ్యాణ వేడుకలు రెండు గంటల పాటు కొనసాగాయి. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకురాలు మాధవిలత మాట్లాడుతూ ఎన్నో పోరాటాల అనంతరం ఆయోధ్యలో కల సాకారమవుతున్న వేళ దేశ వ్యాప్తంగా వేడుకలు జరువుకొంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ వేడుకలలో భాగంగా హైదరాబాదు పాత నగరంలో హైందవుల మధ్య సీతారామ కళ్యాణం నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవాన్ శ్రీరాముని కృాఎప పాత బస్తీలోని హైందవులందరిపై ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలలో లతామా ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతున్న ఈ కళ్యాణాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భగవాన్ రామ్ యొక్క ఆశ్వీరచనాలు పొందాలని పిలువునిచ్చారు.అనంతరం అయోధ్య ఉద్యమ సందర్భంగా కరసేవలో పాల్గొన్న పలువురు ఉద్యమకారులను మాధవిలత సన్మానించారు. సన్మాన గ్రహీతలలో ఆర్ కృాఎష్ణ, బాబు కె, శంకర్ యన్, యాదయ్య వి, గోపాల కృాఎష్ణ, శివాజీ యస్, వినోద్ సాగర్, వెంకటేష్, సతీష్, మహేందర్, గోపాల్ కె, నందు కె, వినోద్ కుమార్ సి, సతీష్ యన్, జగదీశ్వర్ ఎ, మహేందర్ జి, మోహన్ కృాఎష్ణ ఎ, వెంకటేష్ కె, రాజు డి, దేవేందర్, పద్మారావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో లతామా ఫౌండేషన్ ఛైర్మన్ మాధవిలత కొంపెల్ల, తాళ్లగడ్డ హనుమాన్ మందిర్ అధ్యక్షులు రాజ గోపాల్, జనరల్ సెక్రటరీ నరెడ్డి దుర్గా దాస్, ప్రధాన సలహాదారు జి వాసుదేవ్ యాదవ్, జనార్ధన్, రాధాకృాఎష్ణ, దేవర్ వంశీ, యమన్ సింగ్ మరియు తాళ్లగడ్డ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# 22న చత్రపతి శివాజీ గ్రౌండ్స్‌లో శ్రీ రామోత్సవం - లక్ష దీపోత్సవం

### - వేది పండితులచే వేద ఘోష - నృత్య సంగీత కార్యక్రమం

### - వీర కర సేవకులకు సన్మానం - శ్రీ రామ పూజ

### - గోడ పత్రికను ఆవిష్కరించిన వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి దేవాలయం శ్రీ రామజన్మ భూమి తీర్ధ క్షేత్ర వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీ రామోత్సవం, లక్ష దీపోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ దేవి ఆలయ కమిటి శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్ర వనస్థలిపురం చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈనెల 22వ తేదీ సోమవారం సాయంత్రం ఛత్రపతి శివాజీ గ్రౌండ్స్ నాగార్జు స్కూల్ దగ్గర శ్రీ రామోత్సవం, లక్ష దీపోత్సవం కార్యక్రమం ఉంటుందని, వనస్థలి వేద పండితులచే వేద ఘోష, శ్రీ రామజ్యోతి మహిళలచే లక్ష దీప ప్రజ్వలన, ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం డాన్స్ అండ్ మ్యూజిక్ స్కూల్ వారిచే నృత్య సంగీతం, దుష్టుల చర్య నుండి దేవాలయాలకి విముక్తి కలిగించిన వీర కర సేవకులకు సన్మానం, పరమ హంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ మదుసూదనానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశీస్సులు, వెల్లూరి నవీన్ శర్మ శ్రీ రేణుక రాజ రాజేశ్వరి వారిచే శ్రీ రామ పూజ కార్యక్రమాలు జరుగుతాయని వనిపల్లి వివరించారు. కార్యక్రమ గోడ పత్రికను శుక్రవారం నిర్వాహకులతో కలిసి వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ప్రాంత సామాజిక సమరసత ప్రముఖ్ జ్యేష్ట ప్రచారకులు అప్పాల ప్రసాద్ ప్రసంగ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 20 అడుగుల శ్రీ రామ విగ్రహం అయోద్య శ్రీ భవ్య మందిర నమూనా ప్రదర్శన ఉంటుందని, శ్రీ



రామ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. దశాబ్దాల భారత జాతి కలలు, సాకారమైన శుభవేళ....అయోధ్య పురిలో మర్యాద పూరుషోత్తమ రాముని భవ్య, దివ్య, నవ్యయ మందిరం నిర్మాణం మన ఇలవేలుపు బాలరాముని విగ్రహ పవిత్ర ప్రాణ ప్రతిష్ట మహోత్సవ సంరంభ శుభవేళ మన వనస్థలిపురంలోని భారత మాత ముద్దుబిడ్డ ఉత్సవ సంబర కోలాహలం అని వివరించారు. గడప గడపనా వాడ వాడనా అంబరాన్నంటే సంబరాల ఉత్సవ కొలహాలానికి మన వనస్థలిపురం వేదిక కానుందని, దశాబ్దాలుగా మన ముందు తరాల పెద్దలెవరికి దక్కని మహాద్భుత అవకాశం రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని కనులారా వీక్షించి మనకు ద క్కిన ఈ మహాద్భగ్యపు వేడుకను చిరస్మరణీయ స్థాయిలో మరో దీపావళి దినంగా చేసుకుందామని ఈ సందర్భంగా వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి మహోత్సవ వివరాలను వెల్లడించారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో యాదగిరిరావు, నారాయణరావు, రాంరెడ్డి, క్రిష్ణారెడ్డి, సురేందర్‌జీ, శ్రీ లక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్తు సరఫరా లో అంతరాయం : ఏ ఈ శ్రీనివాస్

హైదరాబాద్, మేజర్ న్యూస్ :

చక్రిపురం 33/11 కె.వి. సబ్ స్టేషన్ నుండి వెలువడే అయ్యప్ప కాలనీ 11కేవీ ఫీడర్ పరిధిలో నిర్వహణ పనుల చెట్ల కొమ్మలను కత్తిరించడం ,వేలాడే తీగలను సరిచేయు పనుల కారణంగా దమ్మాయిగూడ మున్సిపాలిటీ ప్రాంతంలో 20/01/2024 శనివారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్తు సరఫరాను ఆపివేయడం జరుగుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ బి. శ్రీనివాస్ తెలియచేశారు. అందుమూలముగా విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలిగే ప్రభావిత ప్రాంతాలు.శశాంక్ ఎన్క్లేవ్, భవానీ నగర్,గాయత్రి నగర్, లక్ష్మి నగర్ కృాఎష్ణా థియేటర్ రోడ్, బాలాజీ నగర్ కాలనీ, సాయిబాబా దేవాలయం పిఎస్ రావు నగర్ కాలనీ, దమ్మాయిగూడ ప్రధాన రహదారి తిరుమల గార్డెన్స్ వరకు ఉంటుందన్నారు.11 కె.వి శివానందపురి ఫీడర్ 33/1 కె.వి నాగారం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుండి 4.30 వరకు విద్యుత్తు నిలిపి వేయబడునని. ఇ.శ్రీనివాస్ తెలియ చేశారు.ప్రభావిత ప్రాంతాలు రాంపల్లి ఎక్స్ రోడ్ నుండి ఐకాన్, శివానందపురి కాలనీ, ప్రగతి నగర్, వాయుశక్తి నగర్ అండ్ ఇందిరమ్మ కాలనీ, ఆర్ సి ఎంక్లేవ్, ఎన్క్లేవ్ అండ్ ఎల్ ఎన్ ఆర్ కాలనీ,రోజ్ ఫ్రైడ్ కాలనీ నిరంతరం నాణ్యమైన విద్యుత్తు అందించడం కోసం చేస్తున్న పనుల కారణంగా తాత్కాలికంగా ఏర్పడే ఈ అంతరాయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ ఇంజనీర్ బి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## ఇంద్రగంటి జానకిబాలకు సుశీలా నారాయణ రెడ్డి సాహితీ పురస్కారం..

ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్ న్యూస్

రసమయి/ సుశీలా నారాయణ రెడ్డి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యం లో సుశీలా నారాయణ రెడ్డి సాహితీ పురస్కారాన్ని ప్రముఖ రచయిత్ర ఇంద్రగంటి జానకి బాల కు రవీంద్రభారతిలో ఈనెల 22న సాయంత్రం 5 గంటలకు ప్రదానం చేయ నున్నారు.మంత్రులు జూపల్లి కృాఎష్ణారావు /ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

ఈమేరకు రసమయి డాక్టర్ ఎం. కే. రాము/ సి.గంగా – సుశీలా నారాయణ ట్రస్ట్ ఓ ప్రకటనలో తెలిపారు.డాక్టర్ కేవీవర ప్రసాద్ రెడ్డి – శాంతా బయోటిక్స్ /వీసీ ఎల్లూరి శివారెడ్డి /డాక్టర్ జె.చెన్నయ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు.1984నుండి ఈ పురస్కారాలు ఇస్తున్నామని తెలిపారు.

డాక్టర్ కె.రామా చారి శిష్యుల సంగీత కార్య క్రమం గీతాల ఆలాపన ఉంటుందని తెలిపారు.ఈ పురస్కారాలను అందుకున్న సాహితీ వేత్తలు కూడా ఈ వేడుకల్లో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు.

# శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లలందరికి సర్టిఫికెట్లను త్వరగా జారీ చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉన్న పిల్లలందరికి అవసరమైన సర్టిఫికేట్లను త్వరగా జారీ చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న ఆరు కేంద్రాలు,ఎన్జీవోల ఆధ్వర్యంలో ఉన్న 44 కేంద్రాల్లో మొత్తం 4000కుపైగా పిల్లలు ఉన్నారని,వీరిలో చాలా మందికి ఏలాంటి సర్టిఫికేట్లు అంటే జనన,కుల,ఆధార్,సదరం,అర్బన్ సర్టిఫికేట్లు లేవని ఆయన చెప్పారు. ఈ సర్టిఫికేట్ల జారీకోసం జనవరి,22వ తేదినుంచి 27వరకు ప్రత్యేకంగా క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. చ దువు,ఉద్యోగం పొందాలన్నా,ఈ సర్టిఫికేట్లు ఎంతో అవసరమని,ఈ సర్టిఫికేట్లు లేకపోవడంవల్ల వారికి పెద్ద ఆవరోధంగా ఉందని,వీరిలో చాలా మందికి కుటుంబం లేనందువల్ల వారిక మనమే సర్టిఫికేట్లను జారీ చేయాలన్నారు. దీనికోసం అన్ని శాఖలు ఒక టీంగా ఏర్పడి సమన్వయంతో పనిచేసి సర్టిఫికేట్‌లు త్వరగా జారీ చేయాలన,మనం జారీ చేసిన సర్టిఫికేట్లు చాలా విలువైనవని,దానిపై మనందరం పూర్తి దృష్టిని కేంద్రీకరించి, త్వరగా జారీ చేయాల్సిన బాధ్యత మనందరపై ఉందని కలెక్టర్ తెలిపారు. సర్టిఫికేట్ల జారీ కోసం మండలాల వారిగా ప్రత్యేక అధికారులను నియమించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించి,త్వరగా పూర్తి అయ్యేటట్లు చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు మధుసూదన్,ఆర్డీవోలు సూర్యప్రకాష్, రవికుమార్,జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి,బి.సిహెచ్.ఎస్. డా. సునీత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ కాలనీ లో జరుగుతున్న ఎస్.ఎన్.డి.పీ.పనులను జిహెచ్‌ఎంసి అధికారులు మరియు స్థానిక నాయకులు,కాలనీ వాసులచే కలిసి సమస్యాత్మకంగా ఉన్న పనులను పరిశీలించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి కాలనీ నందు ఎస్.ఎన్.డి.పీ.పనులను ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. పనుల్లో బాగంగా డ్రైన్ పనులకు ప్రస్తుతం ఉన్న స్టలంలో ఉన్న స్థలం దొరకకపోవడంతో పక్కన ఉన్న ప్రైవేటు స్థల యజమానిని కోరడంతో కొంత స్థలం ఇవ్వడానికి అంగీకారం తీసుకోవడం జరిగిందన్నారు.అట్టి పనుల్లో బాగంగా గతంలో తీసుకున్న ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టం కష్టమవుతుందని తెలపడంతో శుక్రవారం సుధీర్ రెడ్డి సమస్య ఆత్మక



ంగా ఉన్న ప్రదేశంలో పర్యటించారు . ఎదు రయ్యే సమస్యలను అధిగమించి ముందుగా అనుకున్న ప్రకారమే పనులు చేపట్టాలని అధికా రులను ఆదేశించారు.దానికి అనుగుణంగా అక్కడ రోడ్డు మీద విద్యుత్ స్తంభం పక్కకు జరిపి పనులు సజావుగా జరపవచ్చని తెలిపారు. దానికి కాలనీవాసులు సంతృాప్తి వ్యక్తం చేశారు.పనులు పెండింగ్ పెట్టకుండా త్వరత్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్,రఘుమరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి ,సయ్యద్,మనలం అధికారులు ఎస్.ఎన్.డి.పీ. ఈ.ఈ.కృష్ణయ్య,కిరణ్, సాగర్, ఎలక్ట్రిక్ అధికారులు విజయ్ కుమార్,రాంచందర్, జీ.హె చ్.ఎం.సీ.అధికారులు రవీందర్ రెడ్డి,హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మనిషి ఎదుగుదలకు కాలసూచిక అవసరం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : ప్రతి మనిషి ఎదుగు దలకు కాలసూ చిక అవసరమని, ఈ నూతన సంవత్సరం అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద లెనిన్ నగర్ బాపూజీ హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు క్యాలండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ హజరత్ అలీ, ప్రిన్సిపాల్ సయ్యద్ ముంతాజ్ అలి, సీనియర్ నాయకులు నర్సింగ్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం, చట్ట ప్రకారం నేరం

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ కార్యక్రమం అబిడ్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమం లో బేగంపేట్ టి టి ఐ సిబ్బంది పాల్గొన్నారు. ఏ సి పి జి శంకర్రాజు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాలేజీ విద్యార్థని లకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. రోడ్డు నిబంధనలు,ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైవులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృాఎష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకు కృషి

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృాఎషి చేస్తానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృాఎషి చేస్తానని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# 26 నుండి హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్ – ఈనెల 26–28 వరకు 3రోజుల పాటు హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.హైటెక్ సిటీ దుర్గం చెరువు సత్వ నాలెడ్జ్ సిటీ లో ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు.ఇంగ్లీష్ సాహిత్యం కవులు దేశవ్యాప్తంగా ఉన్న ఇంగ్లీష్ సాహితీకారులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు.ఆర్ట్ ఫోటోగ్రఫీ డాన్స్ వుస్తక ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థిని,విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాం

## -జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఏనిమిదవ తరగతినుంచి ఇంటర్మీడియేట్‌వరకు చదువుకునే విద్యార్థిని,విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు ఎన్. మధుసూదన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్.పి.హెచ్. ఓ. సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ, సంబంధిత అధికారులతో ఏనిమియా ముక్తి భారత్ ప సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యచరణ ప్రణాళికలు రూపొందించి సిద్ధంగా ఉంచడం జరిగిందని ఆయన చెప్పారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్స అందించడం జరుగుతుందని,ఏనీమియా ముక్తి భారత్ మంచి కార్యక్రమంఅని దీన్ని విజయవంతం చేయడానికి అధికారులందరు కృషి చేయాలన్నారు. ఆర్.బి.ఎస్.కె. టీమ్‌లుగా ఏర్పడి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి, వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడానికి సిద్దంగా ఉండాలన్నారు. మైల్డ్,మోడ్రైట్,సివియర్‌గా ఉన్న పిల్లలను గుర్తించి తగిన చికిత్స అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. వెంకటి,డి.ఐ.ఓ. శ్రీకళ,వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆశన్న,ఇంటర్మీడియేట్ విద్యాధికారి ఒడ్డెన్న,ఎస్పీ హెచ్.ఓలు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 'అబ్సొల్యూట్ బార్బెక్యూస్'లో నోరూరించే సీఫుడ్ ఫెస్టివల్

## - కట్టిపడేయనున్న దేశ, విదేశీ వంటకాలు - ఈనెల 31వ తేదీ వరకు..





హైదరాబాద్, జనవరి 2024: ఆహార ప్రియుల నోరూరించేందుకు అత్యంత ప్రసిద్ధి చెందిన బార్బెక్యూ బఫే రెస్టారెంట్ 'అబ్సొల్యూట్ బార్బెక్యూస్' లో సీఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు అబ్సొల్యూట్ బార్బెక్యూస్ టెరిటరీ మేనేజర్ (ఏపీ, తెలంగాణ) రామ్ రంజన్ తెలిపారు. దేశ, విదేశాల వంటకాలతో ఈ సీఫుడ్ ఫెస్టివల్ ఈనెల 31వ తేదీ వరకు ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోని పదమూడు శాఖల్లో ఈ మెరైన్ ఫీస్ట్ ఏ థాన్‌తో అద్భుతమైన ఆహార ఉత్సవాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. ఈ పండుగను చూడచక్కని యాంబియెన్స్ మధ్య ఉల్లాసభరితమైన గేమ్స్ తో ఆహ్లాదకరంగా చేసుకోవాలన్నారు. నగరంలోని సీఫుడ్ ప్రియులను ఈ మెరైన్ ఫీస్ట్ ఏ థాన్ ఒక పండుగలాంటిదన్నారు. ఈ పండుగ కోసం చెఫ్‌లు ప్రత్యేకంగా మెనూ రూపొందించారని తెలిపారు. ఇది సీఫుడ్ బిస్క్‌తో ప్రారంభమవుతుందన్నారు. వాటర్ చెస్ట్‌నట్స్ వంటి రుచికరమైన స్టార్టర్‌లు, కాజున్ స్పైస్ లేదా లోటస్ స్టెమ్‌తో క్రిస్పీ నద్రు, కరమ్ చాపా టిక్కా, రెడ్ స్నాపర్ క్యూబ్స్, ఫ్రైడ్ కాలమారి, గోవాన్ బీబీక్యూ రొయ్యలు వంటివి కలవన్నారు. లైవ్ కౌంటర్ లో భోజన ప్రియులు బర్రాకుడా ఫిష్ స్టీక్, కర్రీ ఆక్టోపస్ నూడిల్, మి గోరెంగ్ మిక్స్‌డ్ నూడుల్స్‌తో పాటు రొయ్యలు,ఫిష్ సాటే వంటి రుచికరమైన వంటకాలు ఉన్నాయన్నారు. ఇక మెయిన్ కోర్స్ లో స్ట్రీట్ స్టైల్ సీఫుడ్ తవా పులావ్, శ్రీలంక పీతల కూర, చేపల పులుసు విత్ ఈల్ ఫిష్ ఉన్నాయని తెలిపారు. సముద్ర నేపథ్య డెజర్ట్‌లు బ్లూ సీ పేస్ట్రీ, గ్రీన్ వేవ్ ఓషన్ పుడ్డింగ్ పిల్లలు, పెద్దలను ఉత్సాహ పరుస్తాయని పేర్కొన్నారు. అలా కార్టే ఆఫర్‌లలో భాగంగా సింగపూర్ చిల్లీ లోబ్‌స్టర్, తందూరి పాంఫ్రెట్ వంటి వంటకాలు, పానీయాలతో పాటు వర్జిన్ మార్గరీటా, వర్జిన్ హాట్ టోడీ, వర్జిన్ బ్లడీ మేరీ వంటివి కలవన్నారు. విష్ గ్రిల్ కాన్సెప్ట్ ఈ బ్రాండ్ ప్రత్యేకతన్నారు. అతిథుల అభిరుచికి అనుగుణంగా వంటకాలను పొందేందుకు ఇది అవకాశం ఇస్తుందన్నారు. వేడుకలను జరుపుకోవ డానికి ఈ ప్రదేశం ఎంతో అనువైనదన్నారు. ఇళ్లలోని సంతోషకరమైన సందర్భాలు, పుట్టినరో జులు, వార్షికోత్సవాలు లేదా సహోద్యోగులతో వేడుకలకు ఇది ఎంతగానో ప్రసిద్ధి చెందిన దన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ లో సముద్రం, నది నుంచి తెచ్చిన సీఫుడ్ అందించనున్నామని తెలిపారు. ఈ వంటకాలు దేశంలోని వివిధ ప్రాంతాలు, విదేశాల నుంచి క్యూరేట్ చేయబడ్డాయన్నారు. విష్ గ్రిల్ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా ఆహారాన్ని మరింత ఉత్సాహంగా, కచ్చితంగా చేస్తుందన్నారు. నగరంలోని అన్ని శాఖలు జూబ్లీ హిల్స్, ఎల్ టీ మాల్, సికింద్రాబాద్లో ఇనార్బిట్ మాల్, గచ్చిబౌలిలో మేడిపల్లి, ఏఎస్ రావు నగర్, మియాపూర్, కొంపల్లి, బంజారా హిల్స్, రోడ్ నెం 7, బంజారా హిల్స్, రోడ్ నెం1, వనస్థలిపురం, అత్తాపూర్లో ఈ ఫుడ్ జరగనుందన్నారు. సీఫుడ్ వంటకాలను రుచి చూసి మరవరాని ఆనందాన్ని పొందేందుకు ఇప్పుడే టేబుల్ బుక్ చేసుకోవాలని కోరారు. టేబుల్ బుక్ చేయడానికి దయచేసి+91 7207997097కి కాల్ చేయాలి లేదా వెబ్‌సైట్, యాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి : బోసుపల్లి వీరేష్ కుమార్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 19): తెలంగాణ ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి ఉద్యమించిన ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషిచేసిన నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటదని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులు బోసుపల్లి వీరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అహర్నిశలు ఉద్యమించి జైళ్ళ పాలైన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు కేటాయించి వారిని ఆదుకోవాలని ఎమ్మెల్యేనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగే విష్ణువర్ధన్, కన్వీనర్ వెంకటేష్ గౌడ్, కార్యదర్శి నరేందర్ గౌడ్, కొంతం యాదిరెడ్డి, డి శ్యామల, బాబూలాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కామిక్ కాన్ ఇండియా, దేశంలోని గొప్ప పాప్-కల్చర్ వేడుక తిరిగి హైదరాబాద్ వాసులను అలరించనున్నది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: కామిక్ కాన్ ఇండియా, దేశం యొక్క గొప్ప పాప్-కల్చర్ వేడుక ఎట్టకేలకు 3 సంవత్సరాల విరామం తర్వాత హైదరాబాద్కు తిరిగి రానున్నది హైదరాబాద్, 18 జనవరి 2024- హైదరాబాద్ కామిక్ కాన్ 2024తో హైదరాబాద్లో అలరించడానికి సిద్ధంగా ఉన్న ఉపఖండంలో అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక అయిన కామిక్ కాన్ ఇండియాతో ఫాంటసీ వాస్తవికతను కలిసే రంగంలోకి ప్రవేశించడానికి సిద్ధం కండి. ఉత్కంఠభరితమైన వారాంతంలో యానిమే, గేమింగ్ మరియు పాప్-కల్చర్ ప్రియులకు మునుపెన్నడూ లేని అనుభూతిని అందిస్తుంది మారుతీ సుజుకి అరేనా హైదరాబాద్ కామిక్ కాన్ 2024 ని క్రంచైరోల్ ద్వారా ప్రదర్శిస్తుంది. హాజరైన ప్రతి ఒక్కరూ పరిమిత ఎడిషన్ఫ్లా కామిక్స్ బాట్మాన్ పోస్టర్ స్మారక కామిక్ కాన్ ఇండియా బ్యాగ్తో పాటు మార్వెల్ యొక్క ఇన్ఫినిటీ గాంట్లెట్ నం.1 కామిక్ పుస్తకం యొక్క ప్రత్యేక కాపీని అందుకుంటారు. సంజయ్ గుప్తా, లిలోరోష్, యాసిడ్ టోడ్, గార్బేజ్ బిన్, కార్పొరేట్ రచించిన ఇండస్వర్స్, యాలీ డ్రీమ్స్ క్రియేషన్స్, సూఫీ కామిక్స్, ప్రసాద్ భట్, రాజ్ కామిక్స్ వంటి రాబోయే ప్రచురణ సంస్థలు/భారతీయ కళాకారులతో కామిక్స్ను పెద్ద ఎత్తున ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ సిద్ధంగా ఉంది. కామిక్స్ , బుల్స్ ఐ ప్రెస్, సవియో యొక్క ఆర్ట్, మరియు అభిజీత్ కిని మరియు అనేక ఇతర అంతర్జాతీయ కళాకారులు రికో రెన్జియాండ్ మరియు దనేష్ మొహియుద్దీన్తో పాటు ఈవెంట్ను అలంకరించనున్నారు. ఉత్కంఠభరితమైన వారాంతపు వేడుక గురించి కామిక్ కాన్ ఇండియా వ్యవస్థాపకుడు జతిన్ వర్మ మాట్లాడుతూ, కామిక్ కాన్ ఎట్టకేలకు 3 సంవత్సరాల విరామం తర్వాత హైదరాబాద్కు తిరిగి రానున్నది. అభిమానులందరికీ మళ్లీ హోస్ట్ చేయడానికి మేము వేచి ఉన్నాము. ఇది ఇప్పటికీ నగరంలో మా అతిపెద్ద ప్రదర్శన, అత్యుత్తమ భారతీయ కామిక్స్, అభిమానుల అనుభవాలు, కాస్ప్లే, గేమింగ్, గీకీ షాపింగ్ మరియు మరిన్నింటిని ప్రదర్శిస్తుంది. అభిమానులను తిరిగి స్వాగతించడానికి నేను ఎదురుచూస్తున్నాను. 2024 జనవరి 27 నుండి 28వ తేదీ వరకు, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈవెంట్లో రోజువారీ టోర్నమెంట్లు, ఎస్పోర్ట్స్ మరియు ప్రసిద్ధ స్ట్రీమర్లు మరియు గేమింగ్ అనుభవాలు ఉండే 40000 చదరపు అడుగుల గేమింగ్ అరేనా (ది ఎస్పోర్ట్స్ క్లబ్తో కలిసి) కూడా ఉంటుంది. హాజరైన వారందరికీ అనేక ఇతర ఉత్తేజకరమైన కార్యకలాపాలతో పాటు. దీనితో పాటుగా, కామిక్ కాన్ ఇండియా అమర్ చిత్ర కథ, రాజ్ కామిక్స్, క్రంచైరోల్ మరియు ప్రముఖ భారతీయ అంతర్జాతీయ సృష్టికర్తలతో కూడిన ప్యానెల్లు మరియు ప్రత్యేక సెషన్లను కూడా చూస్తుంది. ఆకాష్ గుప్తా ప్రత్యేక స్టాండ్ అప్తో పాటు ప్రసిద్ధ బింగే-ఓ-క్లాక్ ద్వయం అనుసరించారు

## పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ లక్ష్యం

### హెరిటేజ్ జోనల్ యజమాన్యం సత్యనారాయణ



కొందుర్గు, మేజర్ న్యూస్ (జనవరి 19 ) : పాడిరైతుల సంక్షేమమే హెరిటేజ్ లక్ష్యం అని హెరిటేజ్ జోనల్ యజమాన్యం సత్యనారాయణ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని తిరుమల్‌దేవునిపల్లి గ్రామంలో పాడిరైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పాల ఉత్పత్తితో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. పాడి పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానను వినియోగించుకుని నాణ్యమైన పాలఉత్పత్తిని పెంపోందించవచ్చని అన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటేడ్ అందిస్తున్న రైతురుణాలను ప్రతి ఒక్కరైతు వినియోగించుకోవాలని అన్నారు. తమ సంస్థ ద్వారా ప్రతి పాడిరైతుకు రెండులక్షల ఉచిత ప్రమాద భీమా కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు సర్వోత్తమరెడ్డి, వెంకటేశమ్, రాఘవేందర్, సూపర్‌వైజర్ బానుచందర్, పాలసేకరణ ప్రతినిధి యాదయ్య, పాడిరైతులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## గ్రేటర్ పరిధిలో అధికారుల ప్రత్యేక నిఘాతో భారీగా పట్టుబడిన మత్తు పదార్థాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు చేపట్టిన ప్రత్యేక నిఘా, మెరుపు దాడులతో భారీగా మత్తు పదార్థాలు పట్టుబడ్డాయని నారాయణగూడ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ వర్మ వెల్లడించారు. ఈనెల 10 నుంచి 16 వరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, ఐఏఎస్ ఈ శ్రీధర్, ఎన్ఫోర్స్మెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్, ఐపీఎస్ వి బి కమలహాసన్ రెడ్డిల సూచన మేరకు..... గ్రేటర్ పరిధిలో గాంజా, ఎన్ డి పి ఎస్ మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశారు. ఈ నిఘాలో గ్రేటర్ పరిధిలోని 20 ఎక్సైజ్ స్టేషన్లో, ఆరు ఎక్సైజ్ టాస్కోఫోర్స్ టీమ్స్, 4 ఎయిర్ఫోర్స్ డిపార్ట్మెంట్ టీంలు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ దాడులలో 101.7 కేజీల గంజాయి, 56 గ్రాముల చరాస్ పట్టుబడగా,45 మందిని అరెస్టు చేసి 30 కేసుల నమోదు చేసి 10 టూ వీలర్స్ వాహనాలను సీజ్ చేసామనీ చేప్పారు. అనంతరం కూడా ఈనెల 18 వరకు కొనసాగిన దాడుల్లో 2530 లీటర్ల గుడుంబా, 37,860 లీటర్ల ఎఫ్ జె వాష్, 8446 కేజీల బెల్లం, 330 లీటర్ల నాన్ డ్యూటీ పైడ్ లిక్కర్, 554. 5 కేజిస్ గంజాయి, 20 గ్రామ్స్ ఎండిఎంఎ, 8 ఎల్ ఎస్ డి బ్లాట్స్, 56 గ్రాముల చరాస్, 5.3 కేజీల గాంజా చాకోలెట్లను సీజ్ చేశారు. ఈ దాడుల్లో 629 కేసులను నమోదు చేసి, 561 మందిని అరెస్టు చేసి, 87 వాహనాలను స్వా. దీనం చేసుకున్నట్లు తెలిపారు. 114 మందిని కోర్టులో హాజరు పరిచామని అన్నారు. ఈనెల 18 వరకు జరిగిన మొత్తం దాడుల్లో 7.35 లక్షల నగదును కూడా పట్టుకున్నామని పేర్కొన్నారు. పట్టుబడిన గాంజా, ముత్తు పదార్థాలు ఎక్కువ శాతం స్కూల్స్ మరియు కళాశాల ప్రాంతాల్లో లభించా యన్నారు. తల్లి దండ్రులు, విద్యాసంస్థల యాజమాన్యా లు విద్యార్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ను పెట్టాలని ఈ సందర్భంగా అధికారులు పత్రికా ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## సేవా పురస్కారం అందుకున్న సదానంద స్వామి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 19): నవ భారతి నిర్మాణ ఫౌండేషన్ సంస్థ ద్వారా స్వామి వివేకానంద సేవా పురస్కారం 2024 సంవత్సరానికి గాను కందుకూరు మండలం అన్నోజిగూడ గ్రామానికి చెందిన కాకి సదానంద స్వామి ముదిరాజ్ అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్ లో ఫౌండేషన్ చైర్మన్ బత్తుల హేమంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, శాసనమండలి సభ్యులు దయానంద్ గుప్తా, ప్రముఖ సినీ నటులు, మాజీమంత్రి డాక్టర్ బాబు మోహన్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నట్లు సాధానంద తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 19): కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు జంగారెడ్డి విమర్శించారు. కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కెఎం) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16 తారీకు వరకు మూడు సంఘాలు సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రజల వద్దకి వెళ్లి ప్రచారం కొనసాగించాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కార్మిక కర్షక జిల్లా సదస్సు కందుకూరులోని పాషా నరహరి స్మారక భవనంలో దుబ్బాక రాంచందర్ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాల్ని అవలంబిస్తూ దేశంలో పేదరికం దారిద్రాన్ని పెంచి పోషించే ప్రయత్నంలో ఉంటూ కార్పోరేట్ల కొమ్ముగాస్తూ ప్రజలపై పెను బారాల్ని మోపి దుర్మార్గపు పాలన కొనసాగించడం దౌర్భాగ్యం అని అన్నారు.